# C.C.E.

## నిరంతర సమగ్ర మూల్యాంకనం

రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

రాజీవ్ విద్యా మిషన్,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

www.gsrmaths.in

GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

School Education Department – Continuous and Comprehensive Evaluation pattern of examination system – Implementation of Examination Reforms for Classes VI to IX from the Academic year 2015-16 and for class X from the Academic Year 2016-17 in fullest extent – Amendment -Orders -Issued.

---

SCHOOL EDUCATION (PROG.II) DEPARTMENT

G.O.Ms.No.41 Dated: 07.06.2016

Read the following :-

1. G.O. Ms. No. 17, School Education (PE.Prog.II) Dept. dated 14.05.2014
2. G.O. Ms. No. 29, School Education (Prog.II) Dept. dated 23.09.2014
3. G.O. Ms. No.82, School Education (Prog.II) Dept. dated 29.10.2015
4. From the Commissioner of School Education, A.P. Hyderabad Note No. 29/B-1/2016, 29.04.2016.

*******

ORDER:

In the G.O. 3rd read above, Government have issued orders, for implementation of examination reforms i.e. Continuous and Comprehensive Evaluation pattern of examination system for Classes VI to IX from the academic year 2015-16 and for Class X from the academic year 2016-17 in fullest extent in all schools in the State i.e. Government, local bodies, aided and private recognized schools.

2. In the reference 4th read above, the Commissioner of School Education, A.P. Hyderabad has proposed certain amendments to G.O. 3rd read above viz.. for replacement of certain existing papers and minimum pass marks for the external exams and internal exams, assigning grading for Curricular Subjects, assigning grading for Co-curricular areas/subjects, for incorporation of OSSC Main Language subjects, discontinuation of certain papers from SSC Public examination from March 2017 onwards and also prescribing minimum pass marks for deaf, dumb and blind students as per G.O. Ms. No. 33, Education (Exams) Department, dated 19.03.2001.

3. After careful examination of the matter, Government hereby makes following amendments to G.O. Ms. No.82, School Education (Prog.II) Dept. dated 29.10.2015.

**AMENDMENTS**

**1. For para 4 (b),** ***the following shall be substituted, namely:***

| Subject | Total Marks | Marks for final Public Exam | Internal Assessment marks [4FAs and 2SAs] |
|---|---|---|---|
| First Language Paper-I (Telugu/Hindi/ Kannada/ Odia/ Tamil/ Urdu) | 50 Marks | 40 | 10 |
| First Language Paper-II (Telugu/ Hindi/Kannada/ Odia/ Tamil/ Urdu) | 50 Marks | 40 | 10 |
| Second Language (Telugu/ Hindi/ English) | 100 Marks | 80 | 20 |
| Third Language Paper-I (English) | 50 Marks | 40 | 10 |
| Third Language paper-II (English) | 50 Marks | 40 | 10 |
| Mathematics-Paper-I | 50 Marks | 40 | 10 |
| Mathematics-Paper-II | 50 Marks | 40 | 10 |
| Science-Paper-I (Physical Science) | 50 Marks | 40 | 10 |
| Science-Paper-II(Bio Science) | 50 Marks | 40 | 10 |
| Social Studies-Paper-I (Geography & Economics) | 50 Marks | 40 | 10 |
| Social Studies-Paper-II (History & Civics) | 50 Marks | 40 | 10 |
| **Total** | **600 Marks** | **480** | **120** |

(PTO)

www.gsmaths.in

| | | | |
|---|---|---|---|
| Composite Course First Language Paper-I {Telugu (03T)/ Urdu(03U)} | 80 | 60 | 20 |
| Composite Course First Language Paper-II { Sanskrit (04S)/ Hindi(08H)/ Arabic (5A)/ Persian (6P)} | 20 | 20 | -- |
| **OSSC Main Language Subjects** | | | |
| OSSC Main Language Paper-I (Sanskrit/ Arabic/Persian) | 100 | 80 | 20 |
| OSSC Main Language Paper-II (Sanskrit/ Arabic/ Persian) | 100 | 80 | 20 |

- The following papers are discontinued from SSC Public Examinations, March 2017 onwards. There will be no examination in Marathi medium from the academic year 2016-17.

| Description of the Paper | Subject |
|---|---|
| First Language Paper-I&II | Marathi (01M/02M) |
| First Language Composite Course Paper-I | Hindi (03H),Marathi (03M), Tamil (03A), Kannada (03K) Odia (03'O') |
| Second Language | Urdu (09U) |

**2. In para 4 (c), the following shall be read as against existing provision:**

| For | Read As |
|---|---|
| "Language Subjects- 40 marks per paper and the examination duration will be 2 hours and 30 Minutes in addition to 15 minutes for reading the question paper (2 hours 45 minutes) for Telugu/Sanskrit/ Kannada/Odia/ Tamil/ Urdu. 80 marks Hindi paper duration is also the same". | "Language Subjects- 40 marks per paper and the examination duration will be 2 hours and 30 Minutes in addition to 15 minutes for reading the question paper (2 hours 45 minutes) for Telugu/ Hindi/ Kannada / Odia/ Tamil/ Urdu. The duration is the same for 80 marks second language subjects Hindi/ Telugu/English". |

**3. In para 4 (g), the following shall be read as against existing provision:**

| For | Read As |
|---|---|
| "Pass Percentage will be 35% for all the languages and non language subjects. So student should compulsory get 27 marks in Summative 3 - final examination". | "Pass Percentage will be 35% for $1^{st}$ Language, $3^{rd}$ Language and Non-Language subjects and pass percentage will be 20% for $2^{nd}$ Language Subject. So student should compulsorily get 28 marks in Summative 3- final examination for $1^{st}$ Language, $3^{rd}$ Language and Non-Language subjects and 16 Marks for $2^{nd}$ Language subject". |
| "If a student gets 27 marks in the external exam, he/she should compulsorily get 8 marks from 20% internals for the optimum pass mark which is 35, but there is no pass mark in 20% of internals". | "If a student gets 28 marks in the external exam, he/she should compulsorily get 7 marks from 20% internals for the optimum pass mark which is 35, but there is no pass mark in 20% of internals". |
| "If a student gets less than 8 in | "If a student gets less than 7 in |

www.gsrmaths.in

| | |
|---|---|
| internals, he/she must get remaining marks to reach 35 from external examination. For example, if a student gets 5 marks in internals, he/she must get 30 marks from externals". | internals, he/she must get remaining marks to reach 35 from external examination. For example, if a student gets 5 marks in internals, he/she must get 30 marks from externals". |

(Cont...)



***4. In para 4 (g), the following shall be added at the end namely:-***

- Minimum pass marks for the Deaf & Dumb and Blind candidates will be 20 for all subjects in X class as per the orders contained in the GO Ms No.33 Education (Exams) Dept, dated 19-03-2001. 16 marks will be the minimum pass marks for all subjects in summative-3 i.e final examination and he/she should get 4 marks in formative assessment i.e. internals but there is no pass mark in internals. Overall pass percentage will be 20% out of 100 marks. The Range of marks for the calculation of Grades and Grade Points in respect of Deaf & Dumb and Blind will be proportionally calculated.
- The existing procedure of allowing candidates privately under **'Without School Study'** category is dispensed from March 2017 onwards duly directing them to appear for Open School Examinations
- The failed candidates in the old pattern will be given two chances to appear for the exam in March-2017 and June-2017 only.

**5. For para 4 (m), the following shall be substituted, namely:**

| Curricular Subjects | | | | Co-curricular Area | |
|---|---|---|---|---|---|
| Grade | Marks in I-Language, III- Language and Non-Languages | Marks in II- Language for all categories of candidates | Grade Points | Grade | Grade Range |
| A1 | 91-100 | 90-100 | 10 | A+ | 85-100 |
| A2 | 81-90 | 79-89 | 9 | A | 71-84 |
| B1 | 71-80 | 68-78 | 8 | B | 56-70 |
| B2 | 61-70 | 57-67 | 7 | C | 41-55 |
| C1 | 51-60 | 46-56 | 6 | D | 00-40 |
| C2 | 41-50 | 35-45 | 5 | - | - |
| D1 | 35-40 | 20-34 | 4 | - | - |
| D2 | 00-34 | 00-19 | - | - | - |

The Grade Point Average (GPA) will be calculated by taking the arithmetic average of Grade Points.

4. The Commissioner of school Education, A.P. Hyderabad, the Director, SCERT, A.P. Hyderabad and the Director of Government Examinations, A.P. Hyderabad shall take further necessary action in the matter.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

ADITYA NATH DAS
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

To
The Commissioner of School Education, A.P., Hyderabad.

www.gsrmaths.in

## <u>ప్రశ్నా సమూల మార్పులు సంస్కరణల దిశ గా విద్యాశాఖ</u>

## <u>ఈ విద్యా సంవత్సరం నుంచే అమలు</u>

☆☆పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో సమూల మార్పులు చేస్తున్నారు. ఇకపై ప్రతి సబ్జెక్టులో రాత పరీక్షలు 80 మార్కులకే నిర్వహిస్తారు. అంతర్గత మూల్యాంకనానికి 20 మార్కులుంటాయి. ఈ రెండిం టిని కలిపి గ్రేడ్ ప్రకటిస్తారు.

☆☆నిరంతర సమగ్ర మూల్యాంకన విధానం అమలు చేయడంలో భాగంగా విద్యాశాఖ ఈ సంస్కరణలకు శ్రీకారం చుడుతోంది. గ్రేడింగ్ విధానంలోనూ మార్పు చేస్తోంది. నూతన విధానానికి అనుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధన పద్ధతులు మార్చుకోక పోతే విద్యార్థులు నష్ట పోయే ప్రమాదముంది.

☆☆☆2016-17 విద్యాసంవత్సరం నుంచే పదో తరగతి విద్యార్థులకు నిరంతర సమగ్ర మూల్యాంకన పద్ధతిలో పరీక్షలు నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయిం చింది.

దీనివల్ల విద్యార్థుల్లో జానం, అవగాహన, విని యోగం, విశ్లేషణ, మూల్యాంకనం, సృజనాత్మకత, భావవ్యక్తీకరణ పెంచేందుకు దోహద పడుతుందనేది విద్యాశాఖ భావన.

**☆☆ఇక పరీక్షల విధానంలోనూ మార్పులుంటాయి**.

హిందీ తప్ప మిగిలిన అన్ని సబ్జెకులకు రెండేసి పరీక్షలు ఉన్న సంగతి తెలిసిందే.

ఇంతవరకు పబ్లిక్ పరీక్షల్లో ఒక్కో పేపరు 50 మార్కు లకు ఉండేది. ఇకపై 40 మార్కులకు పబ్లిక్ పరీక్ష మరియు10 మార్కులకు అంతర్గత మూల్యాంకసం ఉంటుంది.

www.gsrmaths.in

**☆☆ప్రశ్నల తీరులోనూ మార్పులే**

☆☆☆గతంలో ప్రశ్నపత్రం 35 మార్కులకు (23 ప్రశ్నలు), 15 మార్కులకు బిట్ పేపరు (30 ప్రశ్నలు) ఇచ్చేవారు. ప్రశ్నపత్రంలోని ప్రతి విభా గంలో అంతర్గత ఎంపిక ఉండేది.

☆☆నూతన విధా నంలో ప్రధాన ప్రశ్నపత్రంలో 30 మార్కులకు 18 ప్రశ్నలే ఇవ్వనున్నారు. అంతర్గత ప్రశ్నల ఎంపికలో వారిచ్చిన రెండు ప్రశ్నల్లో ఏదో ఒకటి తప్పనిసరిగా రాయాలి.

ఇంతకుముందు ఆయా సెక్షన్లలో ప్రశ్న లను ఎంపిక చేసుకునే అవకాశం విద్యార్థికి ఉండేది. ఇప్పుడది లేదు.

ఇక బిట్ పేపరులో 10 మార్కుల కోసం 20 ప్రశ్నలుంటాయి.

☆☆నూతన విధానంలో కేవలం వ్యాసరూప ప్రశ్నలకు మాత్రమే అంతర్గత ఎంపిక ఉంది.

మిగిలిన విభా గాల్లో అన్ని ప్రశ్నలకు సమాధానం రాయాల్సిందే. గతంలో 23 ప్రశ్నల్లో 14కు మాత్రమే జవాబు రాయాల్సి ఉండేది.

ఇపుడు వ్యాసరూప ప్రశ్నలు తప్ప, సంక్షిప్త సమాధాన ప్రశ్నలు, లఘు ప్రశ్నల న్నింటికీ జవాబు రాయాల్సిందే.

**☆☆☆☆Maths, Science, Social ప్రశ్నలిలా.**

*నిరంతర సమగ్ర మూల్యాంకనం విధానంలో గణితం, సైన్సు,సాంఘిక శాస్త్రంలో ప్రతి పేపరులో నాలుగు లఘు ప్రశ్నలు ఇస్తారు. ఒక్కో ప్రశ్నకు ఒక మార్కు ఉంటుంది.

☆☆5 సంక్షిప్త సమాధాన ప్రశ్నలకు రెండేసి.

☆☆నాలుగు వ్యాసరూప ప్రశ్నలకు నాలుగేసి చొప్పన మార్కులు ఉంటాయి.

www.gsrmaths.in

☆☆బిట్ పేపరులో బహుళైచ్చిక ప్రశ్నలు 20 ఉంటాయి.

☆☆ఒక్కో సబ్జెక్టు లో 35 శాతం మార్కులు సాధించాలి.

అంటే సమ్మేటివ్-3 లో తప్పనిస రిగా 28 మార్కులు పొందాలి. మిగిలిన 7 మార్కులు అంతర్గత మూల్యాంకనంలో సంపా దించాలి.

☆☆ద్వితీయ భాష హింది లో ఉత్తీర్ణత మార్కులు 20. సమ్మేటివ్-3లో 16 మార్కులు తప్పని సరి.

మిగిలిన 4 మార్కులు అంతర్గత పరీక్షలో సాధించాలి.

<u>☆☆సమ్మేటివ్-3లో కానీ, అంతర్గత మూల్యాంకనంలో కానీ నిర్ణీత మార్కులు తగ్గితే ఆ విద్యార్థి ఉత్తీర్ణత కానట్లే.</u>

దీనిపై మొదటి నుంచే విద్యార్థులకు అవగాహన కల్పించాలి.

ఉపాధ్యాయులూ విశ్లేషణాత్మకంగా బోధించాలి. బట్టీ విధానం నుంచి పిల్లలను బయటకు తీసుకురావాలి. గైడ్లు, కొశ్చన్ బ్యాంకులు, స్టడీ మెటీరియల్ చదివే అలవాటు నుంచి బయట పడితేనే విద్యార్థులకు మేలు జరుగు తుంది. కంఠస్థం పడితే కష్టమే

☆☆నూతన పరీక్ష విధానంలో కంఠస్థం మీద ఆధారపడే విద్యార్థులకు కష్టాలు తప్పవు.

•ప్రశ్న పత్రం తయారీలో ఒక్కో పేపరులో అవగాహనప్రతిస్పందనకు 16 మార్కులు,

•వ్యక్తీకరణ, సృజనాత్మ కతకు 4 మార్కులు,

•ప్రయోగం, పరిశోధనకు 6 మార్కులు,

•సమాచార నైపుణ్యానికి 6 మార్కులు,

www.gsrmaths.in

●కమ్యూనికేషన్ కు 4 మార్కులు,

●అప్లికేషన్ (ప్రయో గం)కు 4 మార్కులు వంతున కేటాయిస్తూ బ్లూప్రింట్ తయారు చేశారు.

☆ఒక్కొక్క ప్రశ్న కు అర మార్కు ఉంటుంది.

**●●●అవగాహన లేకుంటే ఆంగ్లం గోవిందా**

☆☆పుస్తకంపై అవగాహన లేకుంటే ఆంగ్ల పరీక్షలో ఉత్తీర్ణత కావడం అంత సులభం కాదు. గతంలో ఆంగ్ల పరీక్షలో మొదటి పేపరు పార్ట్-ఏలో 20 మార్కులు, పార్ట్-బిలో 30 మార్కులు ఉండేవి. పాఠ్యాంశాలకు సంబంధించి ప్రశ్నలు ఇచ్చేవారు.

**నూతన విధానంలో పార్ట్-ఏలో 25 మార్కులు, పార్ట్-బిలో 15 మార్కులుంటాయి**.

పాఠ్యపుస్తకానికి సంబంధించి ఒక పద్యం ఇచ్చి. అందులో రెండు ప్రశ్నలిస్తారు. వీటికి రెండు మార్కులుంటాయి. మిగిలిన 18 మార్కులకు 5 పేరాగ్రాఫ్స్ ఇవ్వను న్నారు. ఇవన్నీ పాఠ్యపుస్తకం లోనివే. వ్యాసరూ పంలో నాలుగు ప్రశ్నలుంటాయి.

అందులో గద్య భాగం నుంచి రెండు. పద్యభాగం నుంచి రెండు ప్రశ్నలు ఇస్తారు. ఒక్కోభాగం ఒక్క ప్రశ్నకు సమా ధానం రాయాలి. పార్ట్-బి లో విద్యార్థి నైపుణ్యం, మేధోశక్తి పరిశీలించే లఘు ప్రశ్నలు, బహుళైచ్చిక ప్రశ్నలను 15 మార్కులకు ఇవ్వనున్నారు.

**ఇక ఆంగ్లం రెండో పేపరులో పార్ట్-ఏ 25, పార్ట్-బి 15 మార్కులకు ప్రశ్న లుంట యే**

పార్ట్ఏలో మూడు ప్యాసేజీలు. ఒక్కోదానికి 5 మార్కులు చొప్పున ఇస్తారు.

లెటర్ రైటింగ్ కు 5,

www.gsrmaths.in

��హింట్స్ డెవలప్మెంట్ కు 5 చొప్పున మార్కులు కేటాయించారు.

��పార్ట్-బిలో 15 మార్కులకు వ్యాకరణం ఉంటుంది.

�పరీక్షా సమయం పెంపు పదో తరగతి పరీక్షా సమయం పెంచుతున్నారు.

�ఇంతవరకు పరీక్షకు 2:30గంటలు కేటాయించే వారు. నూతన పరీక్షా విధానం అమల్లోకి తెస్తుండడంతో 2:45 గంటల సమయం కేటాయిస్తారు.

�ప్రశ్నల సంఖ్య తగ్గినా.. ఆలోచనాత్మకంగా, విశ్లేషణతో జవా బులు రాయాల్సి ఉండటంతో సమయం మరో 15 నిమిషాలు పెంచారు.

-

**�గ్రేడింగ్ విధానంలోనూ మార్పు**

�పదో తరగ పరీక్షా విధానంలో సంస్కరణలు చేపట్టిన విద్యాశాఖ గ్రేడింగ్ విధానంలోనూ మార్పు చేస్తోంది. బాహ్య అంతర్గత మూల్యాంక నాలకు వేర్వేరుగా గ్రేడులు ఇవ్వనున్నారు.

**�తెలుగు, ఆంగ్లం, గణితం, సైన్సు, సోషల్ సబ్జె కుల్లో బాహ్య మూల్యాంకనానికి**

》 91-100 కి ఏ1,

》 81-90 ఏ 2.

》 71-80 బి 1,

》 61-70 బి-2,

》 51-60సి-1 ,

》 41-50కి సి-2 .

》 35-40కి డి-1,

》 0-34 డి2 నిర్ధా రించారు.

www.gsrmaths.in

**?ఇక హిందీలో ?**

》 90–100కి ఏ1

》 79-89 కి ఏ 2

》 68–78 కి బి 1

》 57-67 కి బి 2

》 46-56 కి సి1

》 35-45 కి సి2
》 20-34 డి1,

》 0-19 డి2 గ్రేడులుగా నిర్ణయించారు.

**☆☆ఇక సహపాఠ్య కార్యక్రమంలో**

》 85-100కి ఏ ప్లస్,

》 71-84కి ఏ

》 56-10కి బి

》 41-55కి సి,

》 0-10కి డి గ్రేడ్ నిర్ణయించారు.

**☆☆GRADE పాయింటు పరిశీలిస్తే.**

》 ఏl కు 10

》 ఏ2 కు 9

》 బి1 కి 8

》 బి2 కు 7

》 సి 1కి 6

》 సి2 కు 5

》 డి1కి 4 పాయింటు ఇవ్వనున్నారు.

www.gsrmaths.in

- 6 నుండి 10 తరగతులకు నిర్మాణాత్మకమైన 3 సంగ్రహణాత్మక మూల్యాంకనాల ద్వారా మదింపు చేయాలి.
- జులై, సెప్టెంబరు, డిసెంబరు, ఫిబ్రవరి నెలలో నాలుగుసార్లు నిర్మాణాత్మక మూల్యాంకనాన్ని నమోదుచేయాలి.
- ప్రతి నిర్మాణాత్మక మూల్యాంకనంలో పిల్లల భాగస్వామ్యం – ప్రతిస్పందనలు (10 మార్కులు), ప్రాజెక్టు పనులు (10 మార్కులు), రాతపనులు (10 మార్కులు), లఘు పరీక్ష (20 మార్కులు) మొత్తం 50 మార్కులకు నిర్వహించాలి.
- ఆగష్టు / సెప్టెంబరు, డిసెంబరు/జనవరి, మార్చి/ఏప్రిల్ నెలలో 3సార్లు సంగ్రహణాత్మక మూల్యాంకనాన్ని రాతపరీక్ష రూపంలో నిర్వహించాలి.
- 6–10 తరగతులలో ఈ సంగ్రహణాత్మక మూల్యాంకనం 80 మార్కులకు ఉంటుంది.
- విషయవారీగా భారత్వపట్టికల ఆధారంగా ప్రశ్నాపత్రం రూపొందుతుంది.

## నిర్మాణాత్మక మూల్యాంనకం – అమలు

- నిరంతర సమగ్ర మూల్యాంకనం (Formative Assessment) కీలకమైనది.



www.gsrmaths.in

- పిల్లల ప్రగతిని నిరంతరం పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు మదింపు చేయాలి. లోపాలను గుర్తించి లోపనివారణ బోధన చేయాలి.
- ఒకసారి పరీక్షపెట్టి వదిలివేయడం కాకుండా 4 మాపనుల ద్వారా పిల్లల ప్రగతికి మదింపుచేయాలి.

**1. పిల్లల భాగస్వామ్యం - ప్రతిస్పందనలు (10 మార్కులు)** విషయవారీగా నిర్వహించాలి.

**1.1 భాషలు:**

- భాషలలో (తెలుగు, ఉర్దు, హింది, ఇంగ్లీషు....) పిల్లలచే పాఠ్యేతర పుస్తకాలు అంటే స్థాయికి తగిన గ్రంథాలయ పుస్తకాలు - కథలు, జీవిత చరిత్రలు, విజ్ఞానశాస్త్ర సంచికలు, వ్యాసాలు, గేయాలు మొదలైనవి. చదివి వాటి గురించి తమ అభిప్రాయాలు జతచేస్తూ నివేదిక రాయాలి.

నివేదిక నమూనా:

పుస్తకం పేరు:

రచయిత వివరాలు:

పేజీలు:

ధర:

ప్రచురణకర్తల వివరాలు:

**కథాంశం:** (కథ/అంశంలోని పాత్రలు, ముఖ్యాంశాలతో 1, 2 పేరాలలో సంక్షిప్తంగా రాయాలి)

**ముగింపు:** (పుస్తకంలోని అంశం పాత్రల స్వభావాలకు తన స్వీయ అభిప్రాయాలను 1 లేదా 2 పేరాలలో వివరించాలి.)

**నిర్వహణ విధానం:**

- ఉపాధ్యాయుడు తరగతిస్థాయికి తగిన గ్రంథాలయ పుస్తకాలను పిల్లలకు అందుబాటులో ఉంచాలి.
- తమకు నచ్చిన పుస్తకాన్ని ఎంపికచేసుకొనే అవకాశం పిల్లలకు కల్పించాలి.
- ఇంటివద్ద ఉన్న / సేకరించిన పుస్తకం చదివి కూడా సమీక్ష రాయవచ్చు.
- గ్రంథాలయ పీరియడ్‌ను పిల్లలు పుస్తకాలు చదువుకోవడానికి కేటాయించాలి.
- ఒక ఫార్మాటివ్ కాలంలో వచ్చే గ్రంథాలయ పీరియడ్‌లలో వారు రాసిన సమీక్షలను చర్చించడానికి ఉపాధ్యాయుడు ప్రణాళిక రూపొందించుకోవాలి.

www.gsrmaths.in

**మార్కుల కేటాయింపు:**

పుస్తకం ఎంపికకు –

సమీక్షకు –

ప్రదర్శన చర్చకు –

(ఉపాధ్యాయుడు పై మూడు అంశాలను దృష్టిలో ఉంచుకొని 10కి ఎన్ని మార్కులు ఇవ్వవచ్చో నిర్ణయించుకోవాలి)

**1.2 గణితం:** నూతన సమస్యలు రూపొందించడం – సాధన చేయడం

**నిర్వహణ విధానం:**

- ఒక అధ్యాయం పూర్తయిన తర్వాత దానిలో చర్చించిన బావనలను బోర్డుమీద రాయాలి.
- మరొకసారి ఆ భావనల గురించి క్లుప్తంగా చర్చించాలి.
- భావనల జాబితాలోనుండి ప్రతి విద్యార్థికి కనీసం 5 భావనలు ఎంపిక చేసుకొని వాటి ఆధారంగా ఒక్కొక్క భావన/అంశానికి ఒక నూతన సమస్యను రూపొందించమనాలి.
- తాము రూపొందించిన సమస్యను సాధించాలి.
- పిల్లలు తాము రూపొందించిన సమస్యలు సాధించిన విధానం ప్రదర్శించడానికి ఉపాధ్యాయుడు ఫార్మాటివ్ కాలంలో రెండు లేదా మూడు పీరియడ్లు కేటాయించాలి.

**మార్కుల కేటాయింపు:**

సమస్య రూపొందించినందుకు –

సమస్యను సాధించినందుకు –

ప్రదర్శన చర్చకు –

(ఉపాధ్యాయుడు పై మూడు అంశాలను పరిశీలించి10కి ఎన్ని మార్కులు ఇవ్వవచ్చో నిర్ణయించాలి)

**1.3 విజ్ఞానశాస్త్రం:** ప్రయోగాలు చేయడం – నివేదిక రాయడం.

**నిర్వహణ విధానం:**

- ఉపాధ్యాయుడు ఒక ఫార్మాటివ్ కాలంలో (ఉదా: జూన్ 12 నుండి ఆగష్టు నెలాకరు వరకు గల కాలాన్ని మొదటి పార్మాటివ్ కాలంలో పరిశీలించాలి) పూర్తిచేయాల్సిన పాఠాలను పరిశీలించి పిల్లలతో చేయించదగిన ప్రయోగాలు జాబితా రూపొందించుకోవాలి.



www.gsrmaths.in

- పాఠ్యపుస్తకంలో ప్రయోగశాల కృత్యం అనే శీర్షిక కింద ఇచ్చినవే కాకుండా పాఠంలోని ఇతర కృత్యాలు కూడా ప్రయోగం చేయడానికి వీలుగా ఉంటాయి. వీటన్నింటితో జాబితా రూపొందించుకోవాలి.
- జాబితాలోని కృత్యాల సంఖ్యనుబట్టి, తరగతిలోని విద్యార్థులను జట్లుగా విభజించాలి. ఉదాహరణకు ఒక ఫార్మాటివ్ పీరియడ్‌లో పూర్తిచేసే నాలుగు పాఠశాలల్లో 20 ప్రయోగాలు ఉన్నాయి అనుకుందాం. అప్పుడు పిల్లల్ని 20 గ్రూపులుగా విభజించాలి.
- పాఠశాలలో తగినన్ని పరికరాలున్నట్లయితే ప్రతి గ్రూపుతోనూ 20 ప్రయోగాలు చేయించవచ్చు.
- సౌకర్యాలు లేనట్లయితే ఆయా పాఠ్యాంశాన్ని బోధించే రోజున ఏ గ్రూపు విద్యార్థులకు ప్రయోగం కేటాయించారో వారితో ఆ ప్రయోగాన్ని చేయించాలి. అంటే పాఠ్యబోధనతోపాటు ప్రయోగశాల కృత్యంకూడా పూర్తవుతుందన్నమాట.
- ప్రతి వారం / నెలలో 2సార్లు ప్రయోగశాల పీరియడ్ వస్తుంది. ఫార్మాటివ్ కాలంలో ఎన్ని ప్రయోగశాల పీరియడ్లు వచ్చాయో లెక్కించుకొని ఒక్కొక్క ల్యాబ్ పీరియడ్‌లో కొన్ని ప్రయోగాల చొప్పున చేయించవచ్చు.
- ప్రయోగం జట్టుగా చేసినప్పటికి నివేదికను వ్యక్తిగతంగా రాయించాలి.

**మార్కులు కేటాయింపు:**

ప్రయోగం చేసినందుకు –

నివేదిక రాసినందుకు –

ప్రదర్శన – చర్చలో వివరించినందుకు –

(ఉపాధ్యాయుడు ప్రయోగం సమయంలో పిల్లలు పరికరాలు ఉపయోగిస్తున్న విధానాన్ని, ఫలితాలు నమోదు చేస్తున్న తీరును, ప్రదర్శన చర్చల్లో వివరిస్తున్న విధానాన్ని పరిశీలించాలి. పై మూడు అంశాలను మొత్తంగా 10కి మార్కులు ఇవ్వాలి).

**1.4 సాంఘికశాస్త్రం:** సమకాలీన అంశాలపై ప్రతిస్పందన అనే విద్యాప్రమాణం దృష్టిలో ఉంచుకొని సాంఘికశాస్త్రంలో పిల్లల భాగస్వామ్యాన్ని మదింపు చేయాలి.

**నిర్వహణ విధానం:**

- ఒక ఫార్మాటివ్ కాలంలో వార్తాపత్రికలు / టి.వి.లలో వచ్చే ప్రధానమైన వార్తలను సమకాలీన అంశాలు – సేకరించి జామితా సిద్ధంచేసుకోవాలి. జాబితాను తరగతిలో ప్రదర్శించి విద్యార్థులకు తమకు నచ్చిన అంశాన్ని ఎంపికచేసుకోమనాలి / లేదా / పత్రికలలో వచ్చే ఏదైనా వార్తను విద్యార్థులు ఎంపికచేసుకోవచ్చు.



www.gsmaths.in

- ఎంపికచేసుకున్న సమకాలీన అంశంపై విద్యార్థి తన అభిప్రాయాలు, సూచనలతో వ్యాఖ్యానం రాయాలి.
- సమకాలీన అంశాలు పీరియడ్‌లో వారు రూపొందించిన వ్యాఖ్యలను ప్రదర్శించి వాటిపై చర్చించాలి.
- ఒక ఫార్మాటివ్ కాలంలో వచ్చే సమకాలీన అంశాల పీరియడ్లకు అనుగుణంగా ఎంతమంది విద్యార్థులు ప్రదర్శన చర్చలో మదింపు చేయగలరో దానికి అనుగుణంగా ఉపాధ్యాయుడు ప్రణాళిక తయారుచేసుకోవాలి.

**నివేదిక నమూనా:**

- వార్తా శీర్షిక
- వార్తా వివరాలు (సేకరించిన వార్తకు మొత్తం రాయాలి లేదా పేపరు కటింగ్‌ను జతచేయాలి)
- వార్త విశ్లేషణ (వార్తగురించి విద్యార్థి వ్యాఖ్యానం, అభిప్రాయాలు, సూచనలు రాయాలి).

**మార్కులు కేటాయింపు:**

వార్త ఎంపికకు -

వార్త విశ్లేషణకు -

ప్రదర్శన చర్చలో వివరించినందుకు -

(సౌకర్యాన్ని బట్టి ప్రతి ఫార్మాటివ్ కాలంలో ప్రతి విద్యార్థి కనీసం వార్తలకు / సమకాలీన అంశాలను వ్యాఖ్య రాసేలా చూడాలి). పాఠశాల అసెంబ్లీ, ఎల్.ఎ. సమావేశం, సెమినార్‌లలో కూడా ప్రదర్శన చేయించవచ్చు).

**2. ప్రాజెక్టు పనులు (10 మార్కులు)** విద్యార్థులలో జట్టు మనస్తత్వం, నాయకత్వ లక్షణాలు, సమాచార సేకరణ, విశ్లేషణ, భావప్రసార నైపుణ్యాలు పెంపొందించడానికి ప్రాజెక్టులు నిర్వహిస్తాం.

**నిర్వహణ విధానం:**

- ఒక ఫార్మాటివ్ పీరియడ్‌లో ఎన్ని పాఠాలు పూర్తిచేయాలో ఉపాధ్యాయుడు గుర్తించాలి.
- ఆయా పాఠాలలో పాఠ్యపుస్తకాలలో పేర్కొన్న ప్రాజెక్టులను జాబితా రూపొందించుకోవాలి.
- స్థానిక సౌకర్యాలను బట్టి పై జాబితాలో నుండి చేయలేనివి తొలగించి ప్రత్యామ్నాయ ప్రాజెక్టులు ఎంపిక చేసుకోవాలి. అయితే అవి విషయ సంబంధమైనవిగా ఉండాలి.
- తుది జాబితాను ప్రదర్శించాలి. ఉదాహరణకు ఒక ఫార్మాటివ్ కాలంలో పూర్తిచేసే నాలుగు చాప్టర్లలో మొత్తంగా 15 ప్రాజెక్టులు గుర్తించారనుకుందాం. తరగతిలో పిల్లలను 15 జట్లుగా చేసి ఒక్కొక్క జట్టును ఒక ప్రాజెక్టుకు కేటాయించాలి / ఎంపికచేసుకోమనాలి. (నిజానికి ప్రతి విద్యార్థి అన్ని

www.gsrmaths.in

ప్రాజెక్టులలో పాల్గొనాలి. ఇతర సబ్జక్టుల్లోకూడా ప్రాజెక్టు పనులుండడం, సమయం ఎక్కువ తీసుకోవడం మొదలైన ఇబ్బందులుంటాయి. అందుచేత ప్రతి విద్యార్థి ఒక ఫార్మేటివ్ ప్రతి సబ్జక్టులోనూ ఒక ప్రాజెక్టును చేస్తే సరిపోతుంది. ఒకటికన్నా ఎక్కువ చేయించినట్లయితే వాటి సగటు మార్కులను పరిగణనలోకి తీసుకోవాలి)

- ప్రతి ఫార్మాటివ్ కాలంలో వచ్చే చివరి గురువారాన్ని ప్రాజెక్టు ప్రదర్శన దినంగా నిర్వహించాలి.
- ఆరోజు అన్ని తరగతుల పిల్లలు విషయవారీగా తాము రూపొందించిన ప్రాజెక్టులు ఆయా పీరియడ్‌లలో ప్రదర్శించాలి. తెలుగు పీరియడ్‌లో తెలుగు ప్రాజెక్టులు, గణిత పీరియడ్‌లో గణిత ప్రాజెక్టులు ప్రదర్శించాలి.
- 3వ ఫార్మాటివ్ కాలంలో నిర్వహించే ప్రాజెక్టు తప్పనిసరిగా సామాజిక సంబంధమైనదిగా ఉండాలి. ఉదాహరణకు తెలుగులో - గ్రామం / ప్రాంతంలో పాడుకునే వరినాట్ల పాటలు, దంపుడు పాటలు, పెళ్ళిపాటల వంటివి సేకరించడం. సాంఘికశాస్త్రంలో గ్రామంలో ఉన్న చెరువు / దేవాలయం/కట్టడం గురించిన చారిత్రక నేపథ్యాలను సేకరించడం మొదలైనవి.

**మార్కులు కేటాయింపు:**

ప్రాజెక్టు ఎంపిక నిర్వహణకు -

నివేదిక రూపొందించినందుకు -

ప్రదర్శన - చర్చలో వివరించినందుకు-

(ప్రాజెక్టు పనులలో అన్నీ నివేదికలుగా ఉండనవసరంలేదు. నమూనాలను కూడా తయారుచేయించవచ్చు. అయితే చేసిన విధానం నివేదికగా రాసి నమూనాలతోసహా ప్రదర్శించవచ్చు)

**3. రాత పనులు (10 మార్కులు)**

విద్యార్థులు తాము నేర్చుకున్న అంశాలపై తన భావాలను, అభిప్రాయాలను సొంతంగా రాత రూపంలో వ్యక్తీకరించడానికి రాతపనులు ఉపయోగపడతాయి.

**నిర్వహణ విధానం:**

- ఫార్మాటివ్ కాలంలో గుర్తించిన పాఠ్యపుస్తకంలో ఉన్న ఖాళీలు, పట్టికలు నింపడం, పాఠం చివర ఉన్న ప్రశ్నలకు నోటుపుస్తకంలో సొంతంగా సమాధానాలు రాయడం.

  ఉక్తలేఖనం. కాంపోజిషన్‌లు రాయడం.

  గోడపత్రికలో ప్రదర్శించిన కథలు, కవితలు, గేయాలు, వాక్యాలు రాయడం.

  పై అంశాలను తరగతి బోధనలో భాగంగా నిర్వహించాలి. పిల్లలు రాసిన అంశాలు పరిశీలించి మెరుగుదలకు చర్యలు చేపట్టాలి.

www.gsrmaths.in

**మార్కులు కేటాయింపు:**

- పాఠ్యపుస్తకంలో, నోటుపుస్తకాలలో సకాలంలో సొంతంగా రాస్తున్నందుకు – ఇంటిపని / ఉక్తలేఖనం / కాంపోజిషన్‌లు రాస్తున్నందుకు / నోటుపుస్తకాలు తక్కువగా నిర్వహిస్తున్నందుకు – గోడపత్రికలో కథలు / కవితలు / గేయాలు / వ్యాసాలు, ఫజిల్స్ రాసి ప్రదర్శిస్తున్నందుకు.

(రాయడమంటే సొంతంగా రాయడమే చూచిరాయడంకాదు. గైడ్లు, క్వశ్చన్‌బ్యాంకులు వాడకం పూర్తిగా నిషేదించాలని జి. ఒ. నం. 82 సూచిస్తోంది. పిల్లలు సొంతంగా రాసేలా అభ్యాసాలు కల్పించాలి. నోటుపుస్తకాలు ఎప్పటికప్పుడు తప్పనిసరిగా పరిశీలించాలి. తదనుగుణంగా మొత్తంగా 10కి మార్కులు కేటాయించాలి.)

**4. లఘు పరీక్ష (20 మార్కులు)**

ఇది సాధారణ యూనిట్ పరీక్షకాదు. ఒక ఫార్మాటివ్ కాలంలో ఉపాధ్యాయుడు తాను బోధించాల్సిన పాఠాలలో పెంపొందించాల్సిన విద్యాప్రమాణాలు సాధించినవి లేనిది తెలుసుకునేరాత పరీక్ష. దీనికి నిర్దిష్ట కాలనిర్ణయ పట్టిక ఉండదు.

- ప్రతిపాఠం పూర్తయిన తర్వాత ఆ పాఠం ద్వారా ప్రధానంగా ఏ ఏ విద్యాప్రమాణాలు పెంపొందాలో అవి పిల్లల్లో ఎంత వరకు సాధించబడ్డాయో పరిశీలించడానికి 20 మార్కులు పరీక్ష నిర్వహించాలి.
- వ్యాసరూప, సంక్షిప్త, లఘు సమాధానాలు రాసేలా ప్రశ్నపత్రం రూపొందించుకొని 45 నిమిషాలు పీరియడ్‌లో పూర్తయ్యే విధంగా చూడాలి. బట్టీపట్టే తరహా ప్రశ్నలు అడగరాదు.
- పాఠశాల వనరులను బట్టి ప్రశానపత్రం ఉపాధ్యాయుడే స్వయంగా తయారుచేసి ముద్రించి ఇవ్వవచ్చు లేదా బోర్డుపై ప్రశ్నాపత్రం రాసి కూడా నిర్వహించవచ్చు.
- ప్రశ్నాపత్రం నిడివి మరీ ఎక్కువ / తక్కువ లేకుండా45 నిమిషాలలో పిల్లలు రాయగలిగేలా ఉండాలి.
- అందరు ఉపాధ్యాయుడు ఒకేరోజు కాకుండా తమ వీలునుబట్టి లఘుపరీక్ష నిర్వహించాలి.
- పాఠానికి ఒకటి చొప్పున ఒకటి కన్నా ఎక్కువసార్లు నిర్వహించినట్లయితే వాటి సగటును లెక్కించి నమోదుచేయాలి.

**మార్కులు కేటాయింపు:**

- వ్యాసరూప ప్రశ్నలు 4/8 మార్కులు, సంక్షిప్త సమాధానాలు 2/4 మార్కులు. లఘుసమాధానాలు 1/2 మార్కు కేటాయించాలి. పిల్లలు సొంతంగా సమాధానాలు రాసేలా ప్రోత్సహించాలి.

www.gsrmaths.in

ఫార్మాటివ్ అసెస్‌మెంట్‌కోసం ప్రతి విద్యార్థి తప్పనిసరిగా 200 పేజీల లాంగ్ నోట్‌పుస్తకం ఉపయోగించాలి. దీనినే పుస్తక సమీక్ష, నూతన సమస్యలు, సమకాలీన అంశాలు, ప్రాజెక్టు నివేదిక, రాతపరీక్షకు ఉపయోగించాలి. జీవ, భౌతిక శాస్త్రాలవకు విడివిడిగా సైన్స్ రికార్డు నిర్వహించాలి. దీనిని ప్రయోగాల నివేదికకే కాకుండా బొమ్మలు గీయడానికి వివరించడానికి కూడా ఉపయోగించాలి. రాత పనులనులకు విడివిడిగా సబ్జక్టు పుస్తకాలు కేటాయించాలి.

## సంగ్రహణాత్మక మూల్యాంకనం:

పాఠశాలలో కల్పించే వివిధ అభ్యసన అనుభవాల ద్వారా పిల్లలు సాధించిన ప్రగతిని రాతపరీక్ష ద్వారా మదింపు చేయడానికి సంగ్రహణాత్మక మూల్యంకనం నిర్వహించాలి. ఇది సంవత్సరంలో 3 సార్లు ఉంటుంది.

- ప్రతి తరగతికి ఆగష్టు / సెప్టెంబరులో మొదటి, డిసెంబరు/జనవరిలో రెండవ మార్చి/ఏప్రిల్ నెలలో మూడవసారి సమ్మేటివ& అసెస్‌మెంట్‌ను నిర్వహించాలి.
- మొదటి, రెండు సంగ్రహణాత్మక మూల్యాంకనాలకు డి.సి.ఇ.బి. ద్వారా ప్రశ్నాపత్రం పంపబడుతుంది. మూడో మూల్యాంకనం రాష్ట్ర స్థాయిలో రూపొందిన ప్రశ్నాపత్రం ద్వారా మూల్యాంకనం జరుగుతుంది.
- ఇది కేవలం రాతపరీక్ష, మౌఖిక అంశాలు ఉండవు.
- 6–8 తరగతులలో అన్ని సబ్జక్టులను ఒకే పేపరు ఉంటుంది. 9–10 తరగతులలో హింది తప్ప మిగిలిన వాటికి రెండు పేపర్లుంటాయి.
- 6–10 తరగతులకు విషయవారీగా నిర్దేశించిన భారత్వ పట్టికల ఆధారంగా ప్రశ్నపత్రాలు రూపొందుతాయి.
- ఈ ప్రశ్నాపత్రంలో 20% నేరుగా పాఠ్యపుస్తకం నుండి 60% ఆలోచనాత్మకంగా, 20% సృజనాత్మకంగా ఉండేలా ప్రశ్నలుంటాయి.
- వ్యాసరూప, సంక్షిప్తసమాధాన, లఘుసమాధాన, బహుళైచ్ఛిక రూపాలలో ప్రశ్నలుంటాయి.
- పాఠ్యపుస్తకంలో పాఠలన్నింటికి తగిన భారత్వం ఉంటుంది. ముఖ్యమైన పాఠాలు ప్రశ్నలు అనే విభజన ఉండదు.
- సమాధానాలు బట్టీపట్టి రాసేవిగా కాకుండా ప్రశ్నలు తార్కికంగా, ఆలోచనాత్మకంగా, బహుళ సమాధానాలు ఇచేవిధంగా, సృజనాత్మకంగా, విశ్లేషణతో కూడినవిగా ఉంటాయి.

www.gsrmaths.in

- ప్రత్యేకించి సమాధానం ఇలాగే ఉండాలనే నిర్దేశం ఉండదు. పిల్లల ఆలోచనకు వ్యక్తీకరణ విధానానికి ప్రాధాన్యత వుంటుంది. మూల్యాంకన మార్గనిర్దేశకాలలో మొత్తం సమాధానం కాకుండా సూచనలు మాత్రమే ఇవ్వబడతాయి.
- 6–10 తరగతులలో ప్రతి సబ్జక్టు 80 మార్కులను పరీక్షించబడుతుంది.
- మూడవ సంగ్రహణ్మాకంలో 360కి 80 మార్కులు రాతపరీక్షకు అదనంగా 4 ఫార్మాటివ్‌లు, 2సమ్మేటివ్‌లలో పిల్లలు పొందిన మార్కులను 20కి లెక్కించి జతచేస్తారు.

  [(4X50 = 200) + (2X80 = 160) = 360]
- 8 పాయింట్ల సూచికపై పిల్లల ప్రగతిని మూల్యాంకనం చేస్తారు.

విషయాలవారీగా / తరగతి వారీగా భారత్వ పట్టికలను పరిశీలిద్దాం.

www.gsrmaths.in

# TELUGU SPECIAL

## నిర్మాణాత్మక మూల్యాంకనం - నిర్వహణ విధానం

## నిర్మాణాత్మక మూల్యాంకనం

రాష్ట్రంలో విద్యా సంస్కరణల్లో భాగంగా 2012-13 విద్యాసంవత్సరం నుండి నిరంతర సమగ్ర మూల్యాంకనం అమలు జరుగుతున్న విషయం తెల్సిందే. ఈ విధానాలను 9, 10 తరగతులకు విస్తరించారు.

విద్యార్థుల ప్రగతిని కేవలం పరీక్షల అంచనావేయడం శాస్త్రీయమైనదికాదని, ఇతర ప్రత్యామ్నాయ విధానాల ద్వారా కూడా మూల్యాంకనం చేయవచ్చని సి.సి.ఇ. అమలుద్వారా గుర్తించాలి. పిల్లలు ఏమి నేర్చుకుంటున్నారు? ఎక్కడ ఇబ్బంది పడుతున్నారు? అనే అంశాన్ని గుర్తించి సత్వర చర్యలు చేపట్టడానికి ఉద్దేశించినదే నిర్మాణాత్మక మూల్యాంకనం. వీటిని 10వ తరగతి వరకు కొనసాగించడంలో భాగంగా సంగ్రహణాత్మక, నిర్మాణాత్మక మూల్యాంకనాలను నిర్వహిస్తారు.

నిర్మాణాత్మక మూల్యాంకనం 20 మార్కులకు నిర్వహించాలి.

| | | |
|---|---|---|
| 1. | పుస్తక పఠనం, సమీక్షా రచన | 10 మార్కులు |
| 2. | విద్యార్థులు రాసిన అంశాలు | 10 మార్కులు |
| 3. | ప్రాజెక్టుపని | 10 మార్కులు |
| 4. | లఘుపరీక్ష | 20 మార్కులు |
| | **మొత్తం** | **50 మార్కులు** |

**ఎప్పుడు నిర్వహించాలి?**

నిర్మాణాత్మక మూల్యాంకనమునకు ప్రత్యేక కాలనిర్ణయ పట్టిక వుండదు.

ప్రతి విద్యాసంవత్సరంలో ఆగష్టులో F1, సెప్టెంబరు F2, నవంబరు F3, ఫిబ్రవరి F4 నిర్వహించాలి.

విద్యార్థులు వివిధ నైపుణ్యాలను పరిగణనలోకి తీసుకొని పై 4 అంశాలను పరిశీలిద్దాం.

### 1. పుస్తక పఠనం, సమీక్షా రచన:

విద్యార్థి కేవలం తను అభ్యసించే పుస్తకాలకే పరిమితం కాకుండా గ్రంథాలయ పుస్తకాలు, బాలసాహిత్యం, దిన, వారపత్రికలకు చెందిన అనుబంధాలు, వార్తాపత్రికల్లోని ప్రత్యేక కథనాలు సమీక్షకు గ్రహించవచ్చు. విద్యార్థుల స్థాయినిబట్టి వారికి పుస్తకములు సేకరణలో ఉపాధ్యాయులు సహకరించాలి. విద్యార్థులలోని స్వీయ వ్యక్తీకరణ నైపుణ్యాన్ని వెలికితీసే అవకాశం కలిగినది కావు ఇది నిర్మాణాత్మక మూల్యాంకనంలో ఒక భాగమైంది.

www.gsrmaths.in

**పుస్తక సమీక్ష రచన ఎలా వుండాలి:**

విద్యార్థులకు తగిన సలహాలిచ్చి సమీక్ష రచనలో ఉపాధ్యాయులు తోడ్పడాలి. పుస్తకం మొత్తం చదివి అందులో తనకు వచ్చినవి, తనకు కష్టంగా తోచినవి మొదలగు మంచి చెడులు వివరించగలిగితేచాలు.

విద్యార్థులు రాసిన సమీక్షలు ప్రదర్శింపజేసి మూల్యాంకనం నిర్వహించాలి.

ప్రతి నెలా ఒక కొత్త పుస్తకాన్ని సమీక్షలు స్వీకరించాలి.

సాధ్యమైనంత వరకు విద్యార్థులు వేరు వేరు పుస్తకాలు సేకరించి సమీక్ష చేసేటట్లు చూడాలి.

**మూల్యాంకనం:**

నిర్మాణాత్మక మూల్యాంకనంలో పుస్తక సమీక్షకు 10 మార్కులు కేటాయించడం జరిగింది.

సమీక్షకు మార్కులు కింద  విధంగా కేటాయించాలి.

పరిచయం - 2 మార్కులు

గ్రంధరచయిత, ప్రచురణకర్త, మొదలైన వివరాలు, పుస్తక భౌతిక స్వరూపము మొదలగు అంశాలు.

**వివరణ:** సమీక్షకు స్వీకరి,చిన పుస్తకంలోని విషయము, భాష, పాత్ర స్వరూప స్వభావములు, వర్ణన మొదలగు అంశాలకు గాను - 4 మార్కులు

**ముగింపు:** పుస్తకంలోని విషయమునకు విద్యార్థి స్పందన, అనుభూతి, భావప్రకటన మొదలైన వానికి 4 మార్కులు కేటాయించాలి. మొత్తం 2+4+4+ = 10 మార్కులు.

## 2. రాత అంశాలు

**రాత అంటే ?**

విద్యార్థి తన భావవ్యక్తీకరణకు ఉపయోగించే సాధనాల్లో వాగ్రూపం మొదటిది. రెండవది లిఖిత రూపమే. విద్యార్థి తన భావాలను సొంత మాటల్లో రాయడం, సృజనాత్మకంగా రాయడం, భాషాంశాలను సంబంధించిన అంశాలు రాయడం అనేవి రాత పనిని సూచిస్తాయి.

**ఎ) అవగాహన – ప్రతిస్పందన:** ధారాళంగా చదవడం – అవగాహనతో రాయడం.

**బి) వ్యక్తీకరణ – సృజనాత్మకత:** ప్రతి సామర్థ్యానికి సంబంధించిన ప్రశ్నలు – జవాబులను నోట్‌పుస్తకంలో రాయాలి. సృజనాత్మకత / ప్రశంసకు సంబంధించిన ప్రశ్నలు, జవాబులను ప్రత్యేక పుటల్లో రాయాలి.

**సి) భాషాంశాలు:** దీనిలో పదజాలం, వ్యాకరణాంశాలకు సంబంధించిన సామర్థ్యాల్లో అవసరమైన వాటి కొరకు నోటుపుస్తకం  వినియోగించుకోవాలి.

విద్యార్థి నోటుపుస్తకాలను పరిశీలించడం ద్వారా రాత అంశాల స్థాయిని గుర్తించవచ్చు. పాఠ్యపుస్తకంలోని అభ్యాసాలను విద్యార్థి నోటుపుస్తకంలో రాస్తాడు. ఇందులో అవగాహనకు సంబంధించిన ప్రశ్నలు, స్వీయరచన, సృజనాత్మకతకు చెందిన ప్రశ్నకు స్వయంగా రాస్తాడు. స్వయంగా రాసేలా ఉపాధ్యాయుడు తగిన తర్ఫీదునివ్వాలి.

www.gsmaths.in

'వ్యక్తీకరణ – సృజనాత్మకత' అనే అభ్యాసం విద్యార్థిలోని స్వంత భావనల వ్యక్తీకరణకు అనువైనది. సొంతమాటల్లో రాయించడం, అభిప్రాయాలు చెప్పించడం, సమర్థిస్తూ రాయడం, విశ్లేషిస్తూ రాయడం, ఊహించడం విద్యార్థి ఆలోచనకు పదును పెడతాడు.

## 3. ప్రాజెక్టు పని

**అంశ వివరణ:**

అభ్యసించిన అన్ని సామర్థ్యాలను అనుభవంలోకి తెచ్చుకొని వాటిని ప్రయోగాత్మకంగా వినియోగించి ఒక నిర్మాణాత్మక కృత్యాన్ని ఆవిష్కరించడం ప్రాజెక్టు పని.

**ఎలా నిర్వహించాలి?**

- ఉపాధ్యాయుడు ఆ నెలలో చెప్పాల్సిన పాఠ్యాంశములోని ప్రాజెక్టుపనులను ముందుగా గుర్తించడం.
- స్థానిక పరిసరాలను దృష్టియందు ఉంచుకొని, నిర్వహించడానికి అనుకూలమైన ప్రాజెక్టు పనులను తయారుచేసుకొనుట.
- ఆ ప్రాజెక్టు పనులను విద్యార్థులకు కేటాయించుట.
- పాఠం పూర్తయిన వెంటనే, అభ్యాసానికి కేటాయించిన పీరియడ్‌లలోనే విద్యార్థులచే ప్రాజెక్టుపనిని పూర్తిచేయించుట.
- ప్రతి నిర్మాణాత్మక మూల్యాంకనం నమోదుకు ముందు ప్రతి విద్యార్థి కనీసం ఒక ప్రాజెక్టు పనిని పూర్తిచేయాలి. అలా నాలుగు నిర్మాణాత్మక మూల్యాంకనాలు పూర్తి అయ్యేసరికి ప్రతి విద్యార్థి తప్పకుండా నాలుగు ప్రాజెక్టులు పూర్తిచేసివుండాలి. (అధనంగా కూడా చేయవచ్చును).
- ప్రాజెక్టుపని / నివేదిక ప్రదర్శన – చర్చ కోసం ఒక పీరియడ్ కేటాయించాలి.

**మార్కుల కేటాయింపు:**

| | | |
|---|---|---|
| సమాచార సేకరణ విధానానికి | – | 3 మార్కులు |
| నివేదికకు | – | 4 మార్కులు |
| ప్రదర్శనకు | – | 3 మార్కులు |
| **మొత్తం** | **–** | **10 మార్కులు** |

## 4. లఘుపరీక్ష

లఘుపరీక్ష నిరంతర సమగ్ర మూల్యాంకన సాధనాలలో ఒకటి. విద్యార్థులు ఏ సామర్థ్యంలో వెనుకబడి ఉన్నారో ఆ సామర్థ్యాన్ని పెంపొందించుకొనుటకు ఉద్దేశించబడినది. ఇది సాధారణ లిఖిత పరీక్ష వంటిది కాదు. ఒకనిర్థిష్ట సమయం గానీ, మాదిరి ప్రశ్న పత్రం గానీ ఉండదు.

www.gsrmaths.in

**నిర్వహణ**

1. సంబంధిత ఉపాధ్యాయునికి కేటాయించబడిన పీరియడ్‌లోనే నిర్వహించుకోవాలి.
2. సమయ సారిణి ఉండకూడదు.
3. లఘుపరీక్ష పాఠానికి ఒకటి చొప్పునగాని, నిర్మాణాత్మక మూల్యాంకనానికి నిర్దేశించబడిన పాఠ్యాంశాల అన్నిటిమీదగాని లఘుపరీక్ష నిర్వహించవచ్చు.
4. పరీక్ష నిర్వహించు ఉపాధ్యాయుడే ఈ ప్రశ్న పత్రమును నిర్వహించుకోవాలి.
5. ఉపాధ్యాయుడు తాను తయారుచేసిన ప్రశ్నపత్రం ఫోటోస్టాట్ కాపీ వాడుకోవచ్చు.
6. నిర్మాణాత్మక మూల్యాంకనం నిర్వహణ సమయంలో 20 మార్కులను ఒక లఘుపరీక్ష నిర్వహించి ఆ మార్కుల గ్రేడులను గ్రేడ్ రిజిష్టర్‌లో నమోదు చేయాలి.

(లేదా)

7. ప్రతీ పాఠ్యాంశానికి లఘు పరీక్ష నిర్వహించినట్లయితే ఆమాసంలో నిర్వహించే నిర్మాణాత్మక మూల్యాంకనానికి నిర్వహించిన లఘుపరీక్షల మొత్తం సగటును తీసి గ్రేడ్ రిజిస్టర్ నందు నమోదు చేయాలి.

**పరీక్షల కేటాయింపు:** ఉపాధ్యాయుడు నిర్వహించే పరీక్షను అనుసరించి తగిన విధంగా కేటాయించుకోవాలి.

www.gsrmaths.in

# ENGLISH SPECIAL

# FORMATIVE ASSESSMENT

Formative Assessment is the backbone in newly proposed Continuous and Comprehensive Evaluation (CCE). The four tools in F.A. are helpful to teacher to assess his/her students in other cognitive areas like communication, participation, presentation, aesthetics, etc.

There are FOUR formatives in a year. So, teacher should record four times, i.e., July, September, December and February of every Academic year.

# ASSESSMENT PROCEDURES

Guidelines for Formative Assessment :

We propose four tools for Formative Assessment

| Testing Tool | | Marks alloted |
|---|---|---|
| 1) Reflections | : | 10 |
| 2) Written Works | : | 10 |
| 3) Project Works | : | 10 |
| 4) Slip Test | : | 20 |
| | Total | 50 Marks |

**1) Reflections :** Reading is one of the major inputs for language development. If we do not go for some kind of focussed interventions to facilitate reading skills, students will be reading their textbooks only. There should be a mechanism to ensure that students are reading materials other than textbook, develop their own perceptions on such materials and come out with their own reflections on the reading experience both orally and in writing. Since there is also a question of social auditing, we need to have evidences for the performance of the students in this regard. For the oral performance, what the teacher records in his/her diary/notebook alone will provide the evidence.

**How to facilitate reading :**

- The teacher is suggested to provide reading material such as library books, magazines, articles, newspapers, etc. to the learners twice in a formative period (there are four formative periods in an academic year).



www.gsrmaths.in

- The learners should read the reading materials and write their reflections in their notebook. (Students should maintain separate notebook to write reflections, project work and discourses during classroom transaction.
- They will also be asked to present their reading experience orally (without looking at the notebook) before the class.
- The teacher should check the written notes of the children and award marks for individual writing based on the indicators included in the academic standards in at least 100 to 120 words (10 – 12 sentences).
- Both oral and written performance carry 10 marks. The teacher should maintain a cumulative record for recording the individual performance.
- Don't discourage the learners if they commit some errors in their writing. However positive feedback may be given.

**Marks Allotment**

| | | |
|---|---|---|
| a) Introduction | : | 2 Marks |
| (physical features, author, publishers, etc.) | | |
| b) Content | : | 4 |
| c) Conclusion | : | 4 |
| (Language, comments, own reflections, etc.) | | |
| | | 10 Marks |

**2) Written Works :** The written works include the discourses written individually as part of classroom process, the answers to the analytical questions assigned to the learner as home task, the textual exercises such as vocabulary, grammar and study skills. Teachers have to ensure that children are written individually and not copying from others or other sources.

**Allotment of Marks**

| | | |
|---|---|---|
| Notebooks | : | 4 Marks |
| Texual exercies | : | 3 |
| Wall magazine, | | |
| Error free expressions and others | : | 3 |
| Total | : | 10 Marks |

www.gsrmaths.in

# ENGLISH SPECIAL

**3) Project Works :**

**Why Project in 'English' ?**

Every unit contains a thematically related project work to be carried out by the students. 'Projects' help the students to evolve themselves as independent users of language. 'Project Work' provides a platform for interchanging language skills and various study skills. It also involves higher order of thinking.

**Nature of 'Projects' in English :** While carrying out the 'Projects', the learners have to explore the theme by collecting data, consolidating it using different formats, write reports on them and make presentations in the whole class. There is a space for individual work, pair work and also group work.

**Process :**

- Brainstorming on the nature of the project,
- Designing tools for the collection of data,
- Collecting the data,
- Consolidating the data using different formats,
- Analysis and interpretation of the data,
- Report writing,
- Presentation.

Please remember that brainstorming is extremely important as the students have to understand the purpose of the project, its scope and significance.

Please do not leave the following questions while brainstorming.

1. How will you pool information ?

   (Tools such as questionnaire, checklists, observation schedule, interview, referencing, etc.)

2. Where will you get the information from ?

   (Resources such as people, books, journals, magazines, newspapers, institutions, interenct, etc.)

www.gsrmaths.in

3. Who will collect the information ?

   (Individuals / pairs / groups)

4. How will you consolidate the information ?

   (Sharing in groups and recording using appropriate formats)

5. What analysis can be made based on the data ?

6. How to write the report ?

   (The structure of the project : Name of the project, purpose, scope and relevance of the project, tools developed, mode of collection of data, consolidation and analysis, findings with supportive evidences such as photographs, etc.)

7. How will you present the data ?

   (Presenting report : Each member can present one part )

**Classroom Process :**

Stage :

1. Brainstorming (one period)
2. Data collection (3 – 4 days ; homework)
3. Consolidating the data and deciding the structure of the report (1 period)
4. Writing the report (2 days – homework)
5. Refining and presenting the report (1 – 2 periods)

   Total four (4) periods are needed for processing the project in addition to homework.

## Marks Allotment

| | | |
|---|---|---|
| a) Collection of data/information<br>(Using resources such as people / books / magazines / journals/ newspapers / internet, etc.) | : | 3 Marks |
| b) Report writing<br>(Consolidation of data, analysis and writing the report on the project) | : | 4 |
| c) Presentation<br>(Presenting the report to the whole class) | : | 3 |
| Total | | 10 Marks |

www.gsrmaths.in

**4) Slip Tests :** Slip test is more or less similar to Summative Assessment but it is still different from the former in terms of the following.

- There is no prior notice for conducting slip test.
- It is done in a limited time. (say, in a period of about 40 minutes)
- There are only limited number of tasks.
- The discourses that have been done in the formative period are considered for slip test.
- There is no printed question paper. The teacher can write the tasks on a chart and display it or write the questions on the BB.
- There should be one discourse (Creative Writing), one passage for Reading Comprehension and one item from Vocabulary & Grammar
- Slip tests should cover the discourses to prepare the students for the summative tests.
- Award the marks based on indicators that are included in the Academic Standards under written discourses.
- Assess the written performance and provide feedback to the learners.
- The teacher should record the slip test marks in a register and should consolidate the marks during every formative period.
- Record the marks in the Cumulative Record.

**Allotment of Marks**

| | | |
|---|---|---|
| a) Reading Comprehension<br>(Seen and Unseen passages are to be covered in all the four formatives – two each) | : | 5 Marks |
| b) Vocabulary | : | 5 |
| c) Grammar | : | 5 |
| d) Creative Writing (Discourses) | : | 5 |
| Total | : | 20 Marks |

www.gsrmaths.in

# ENGLISH SPECIAL

## FORMATIVE ASSESSMENT – CUMULATIVE REGISTER

| S.No. | Name of the Student | | FA – 1 R W P S | FA – 2 R W P S | FA – 3 R W P S | FA – 4 R W P S |
|---|---|---|---|---|---|---|
| 1. | Meena | M | | | | |
| | | G | | | | |
| 2. | Manoj | M | | | | |
| | Kumar | G | | | | |

**Grading :** The marks based grading for classes VI To X with following range is given here under.

| Grade | Marks in Languages 100 Marks | Marks in Non-languages 50 Marks | Grade points |
|---|---|---|---|
| A1 | 91 – 100 | 46 – 50 | 10 |
| A2 | 81 – 90 | 41 – 45 | 9 |
| B1 | 71 – 80 | 36 – 40 | 8 |
| B2 | 61 – 70 | 31 – 35 | 7 |
| C1 | 51 – 60 | 26 – 30 | 6 |
| C2 | 41 – 50 | 21 – 25 | 5 |
| D1 | 35 – 40 | 18 – 20 | 4 |
| D2 | 0 – 34 | 0 – 17 | 3 |

Cumulative Grade Point Average (CGPA) will be calculated by taking the arithmetic average of grade points.

**NOTE TO THE TECHER**

- Unless you are professionally equipped you may not be able to help the learners acquire English Language. Make it a point to strive for professional development using all possible means.
- Out target is to make the learners to achieve the Academic Standards and not to make them memorize the contents of Textbook.

www.gsrmaths.in

# ENGLISH SPECIAL

- Passing the examination is not the sole aim of Language learning but using language in everyday life.
- The teacher's role is to facilitate language acquisition and make them autonomous as independent users of language.
- Plan the lessons thoroughly.
- Follow the guidelines for Formative Assessment thoroughly because it makes the learners to prepare for Summative Test.
- Project work will help the learners explore various themes for which they will have to use language contextually and meaningfully. Give importance to PROJECTS.
- Record the marks (FA & SA) in a register and consolidate them during every Formative / Summative period.
- Record the marks in the Cumulative Record and issue it to the parents.
- Making errors is a part of language learning and is natural. Children should not be pressurised for producing correct expressions only. The classroom process takes care of error corrections.
- If the learners are not at the desired level of learning go for Post-exam-Operation and bridge the gap between the targetted levels and the learner's present level.
- Preserve the assessment evidences and keep ready for the observations of H.M and Moderation Committee.
- Formative Notebook is an evidence for the test items 1, 3 and 4 (i.e., Reflections, Project Work and Slip Test)

  Class notebooks, Texual exercises in the Textbook answers to the analytical questions are the evidences for the test item : 2 (i.e., Written Works).

www.gsrmaths.in